RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి199 పేజీలు 04 సోమవారం05జనవరి2026

# కేసీఆర్ చావు కోరుకునే రాబందు రేవంత్




మన సాక్షి గొంతుక డెస్క్ ఉరిశిక్షల గురించి మాట్లాడుతున్న రేవంత్‌ను, రాహుల్ గాంధీని ఎందుకు ఉరితీయకూడదని కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు.ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారని అలాంటి కేసీఆర్ చావును పదే పదే కోరుకునే రాబందు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు "అశోక్ నగర్‌లో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, రైతులకు రుణమాఫీ చేస్తామని, బీసీలకు 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని, రేవంత్‌ను ఉరితీయాలి. అన్ని రంగాల్లో అట్టర్ ఫ్లాప్ అయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ అధినేత" అని ధ్వజమెత్తారు.రేవంత్‌కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఏమీ తెలియదని, ఆయన ఒక అజ్ఞాని, ఉష్ట్రపక్షి అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు. బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తేడా తెలియదు" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట పాలన అని, ప్రజలు శిక్షించాలని పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ డ్రామా కాదా?

మన సాక్షి గొంతుక డెస్క్ హరీష్ రావును తిడితే సభను వాయిదా వేసుకొని వెళ్లిపోవటం బీఆర్ఎస్ డ్రామా కాదా? అంటూ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. బీఆర్ఎస్ బాయ్ కాట్ హరీష్ రావు నిర్ణయమా? బీఆర్ఎస్ పెద్దల నిర్ణయమా? అంటూ కవిత నిలదీశారు. అది కేసీఆర్, కేటీఆర్ నిర్ణయమైతే చరిత్రలో క్షమించరాని తప్పు చేసినట్లే అని వ్యాఖ్యానించారు.అసెంబ్లీ మాట్లాడే అవకాశం వదిలి.. బయట సభలు పెట్టి ప్రజలకు వివరిస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతల తీరుపై కవిత అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణకు 3 శాతం నీళ్ల వాటా తగ్గించే ఒప్పందంపై హరీష్ రావు సంతకం చేశారా? లేదా? అన్న విషయంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.



# తెలంగాణకు అసలు విలన్ ఆ పార్టీనే



మన సాక్షి గొంతుక డెస్క్
తెలంగాణ ప్రాజెక్టులను కుట్రపూరితంగా నిర్లక్ష్యంవ చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీనేనని.. తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అంటూ హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి కట్టుకథలు, రేవంత్ రెడ్డి పిట్ట కథలు చెప్పారు అంటూ మండిపడ్డారు. ఫజల్ అలీ కమిషన్ వద్దన్నా.. ఆంధ్రాలో కలిపి తెలంగాణకు ద్రోహం చేశారని హరీశ్ రావు అన్నారు.పాలమూరుకు మరణ శాసనం రాసిందే కాంగ్రెస్ పార్టీ. కానీ, కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకున్నారు. విభజన సమయంలోనూ మనకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ. 11వ షెడ్యూల్‌లో పాలమూరు రంగారెడ్డి పెట్టలేదు. ఇలా అనేక విషయాల్లో తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసింది. తెలంగాణకు నెంబర్ వన్ విలన్ కాంగ్రెస్ పార్టీ అంటూ హరీవ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గ్రోక్ ఏఐతో అశ్లీల చిత్రాలా

మన సాక్షి గొంతుక డెస్క్ సోషల్ మీడియావేదిక 'ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ గ్రోక్ ఏఐ వినియోగదారులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు.పెన్నుతో తప్పుగా రాస్తే పెన్నుది తప్పు కాదు, రాసిన వారిది" అనే అర్థం వచ్చేలా ఒక పోస్టుకు మస్క్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల భారత ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ గ్రోక్ ద్వారా తయారవుతున్న అసభ్యకరమైన, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించిన నేపథ్యంలో మస్క్ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏఐ టూల్స్ దుర్వినియోగం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన పరోక్షంగా హెచ్చరించారు.





# ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి..

మన సాక్షి గొంతుక డెస్క్ విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు.విమానాశ్రయం ఏర్పాటు కోసం వైఎస్సార్‌సీపీ హయాంలోనే అనుమతులు సాధించడం, ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయిందని చెప్పుకొచ్చారు.వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'విశాఖపట్నంలో కొత్తగా నిర్మించిన భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తొలివిమానం ల్యాండింగ్ కావడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గంలో ఒకమైలురాయి. లక్ష్యాన్ని సాధించే దిశగా కీలక అడుగు పడింది



# 15లోపు మండల కాంగ్రెస్ కొత్త అధ్యక్షులు....

మన సాక్షి గొంతుక డెస్క్ కాంగ్రెస్‌లో పార్టీ పదవుల విషయంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీపి కబురు చెప్పారు. 4 రోజుల్లో డీసీసీ కార్యవర్గ కూర్పుపై నివేదిక ఇవ్వాలని టీపీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆదేశించారు.ఈనెల 15వ తేదీలోపు మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలు అవ్వాలన్నారు. ఇవాళ డీసీసీ, టీపీసీసీ ఉపాధ్యక్షులతో జూమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యవర్గం కూర్పువిషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక ఆదేశాలు ఇచ్చారు.

# వెనిజులాపై అమెరికా దాడులు.. స్పందించిన భారత్..



మన సాక్షి గొంతుక డెస్క్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. భారత ప్రభుత్వం వెనిజులాలో మారుతున్న పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తోంది. వెనిజులా ప్రజల భద్రత, శ్రేయస్సుకు భారతదేశం తన మద్దతును పునరుద్ఘాటించింది. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించడానికి చర్చలు, శాంతియుత మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని భారత్ అన్ని పక్షాలను కోరింది.



## మాట తప్పని సల్వాపూర్ సర్పంచ్....

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**సాల్వాపూర్గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో వాడ వాడ తిరిగినప్పుడు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్ పరిష్కరిస్తున్నారు.ఇచ్చిన మాట ప్రకారం సాల్వాపూర్ గ్రామం లో 7 వ వార్డులో ప్రధానంగా నీటి సమస్య ఉండడంతో తన స్వంత ఖర్చులతో బోర్ వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆ వార్డు సభ్యులు తనకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచిగా ఎన్నికైన తర్వాత ఇలా ప్రజాసేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమం లోఉప సర్పంచ్ వల్లూరి కిష్టయ్య, వార్డ్ మెంబర్స్ నిమ్మల రాజు ,వల్లూరి బాను,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కీసరి పోచయ్య, నడిగొట్టు శ్రీకాంత్, వల్లూరికుమార్,పరమేష్,సిద్ధులు ,నాగరాజు ,అనిల్ నరేష్ కిష్టయ్య లింగం బాలయ్య నర్సింలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డు లపై దాడి చేసిన డ్రగ్స్, గంజాయి.స్రాక్ప్ ముఠా కఠిన చర్యలు తీసుకోవాలి.



**గోదావరిఖని సింగరేణి మైన్స్ ఏరియా మన సాక్షి గొంతుక గోదావరిఖని** కార్పొరేషన్ ఏరియా సెక్యూరిటీ గార్డు లకు భద్రత కల్పించాలి.సేఫ్టీ టూల్స్ అందించాలి.డ్రగ్స్, గంజాయి మాఫియా ను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.దాడుల్లో గాయపడ్డ ప్రైవేటు సెక్యూరిటీ గార్డు కు మెరుగైన వైద్యం అందించాలి.సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ డిమాండ్.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లపై దాడి చేసిన డ్రగ్స్ గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, దాడికి గురైనా సెక్యూరిటీ సిబ్బంది కి మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సింగరేణి ఏరియా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సెక్యూరిటీ గార్డులను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శనివారం స్థానిక సి.ఎస్.పి వన్ వద్ద కొంతమంది డ్రగ్స్, గంజాయి మూకలు తచ్చాడుతుండగా వారిని వెళ్ళగొట్టేందుకు అక్కడికి వెళ్ళిన సెక్యూరిటీ సిబ్బంది పై దాడికి పాల్పడడంతో వారు తీవ్రంగా గాయపడ్డారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం ఇద్దరు పని చేసే చోట ఒక్కరితో పని చేయించడం వల్ల వారు పని చేస్తున్న చోట సరైన రక్షణ లేదని, డ్రగ్స్ గంజాయి మూకల వల్ల సెక్యూరిటీ గార్డు లు దాడులకు గురవుతున్నారని, రక్షణ టూల్స్ అందించడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సెక్యూరిటీ గార్డు ల సంఖ్య ను పెంచాలని, రక్షణ టూల్స్ అందించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గనులు, డిపార్ట్మెంట్ ల సమీప ప్రాంతాల్లో సంచరిస్తూ సెక్యూరిటి గార్డు లపై దాడులకు పాల్పడుతున్న డ్రగ్స్, గంజాయి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల
## సన్నాహక సమావేశం



**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పట్టణ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల తో రాబోయే మున్సిపల్ ఎన్నికల సనహక సమావేశంలో పాల్గొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ గా ఉన్న రాయికల్ ను మున్సిపల్ చేసిన ఘనత కేసీఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ హయంలో వచ్చిన 25 కోట్ల రూపాయల నిధులతోనే ఇప్పటివరకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల ఆయన ఇప్పటి వరకు ఒక్క అభివృద్ధి పనులు కూడా చేయలేదని, బిఆర్ఎస్ హయంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ లాగ కొనసాగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలు మరియు అమలు చేయని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు నాయకులు కార్యకర్తలు సమన్వయం తో కలిసి పనిచేసి రాయికల్ పట్టణంలోని 12 వార్డుల్లో బిఆర్ఎస్ జెండా ఎగుర వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మారంపెల్లి రాణి సాయి కుమార్,ఉదయశ్రీ లింగన్న మాజీ కౌన్సిలర్ లు తురగ శ్రీధర్ రెడ్డి సాయి కుమార్ సువర్ణ శ్రీరాములు సత్య నారాయణ మహేష్ గౌడ్ మాజీ కో ఆప్షన్ వనిత గణేష్, సోహెల్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రధాన ఏజెండా కలెక్టర్





**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 4** జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనకు చేదోడుగా ఉన్న జిల్లా అధికారులు, వారి సిబ్బంది ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలురామాయంపేట మండలం డి ధర్మారం బీసీ హాస్టల్లో 55బ్లాకెట్స్ ను విద్యార్థులకు పంపిణిహర్షం వ్యక్తం చేసిన విద్యార్థులుచలి నుండి రక్షణ పొందే జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు బ్లాంకెట్స్ అందించినందుకువారికి అభినందనలు ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అధికారులు, వారి సిబ్బంది, ప్రజా ప్రతినిధులు విద్యార్థుల కోసం అందించిన బ్లాంకెట్స్ ను రామాయంపేట మండలం డి ధర్మారం బీసీ హాస్టల్లో 55 బ్లాంకెట్స్ ను పంపిణీ చేశారు. ముందుగా కలెక్టర్ హాస్టల్ పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మౌలిక వసతులు, మెనూ, నిత్యవసర వస్తువుల స్టోర్ రూమ్ , పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం దుప్పట్లు పంపిణీ చేసి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యను బలోపేతం చేస్తూ నిరుపేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనిష్ణాతులైన ఉపాధ్యాయులతో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ కార్పొరేట్ స్థాయి విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ఉత్తమ విద్యా బోధన అందిస్తున్నారని చెప్పారు. కలెక్టర్ స్వయంగా విద్యార్థులతో ముచ్చటించగా హాస్టల్లో వసతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. చలికాలం ఈ దుప్పట్లు రగ్గులు మాకు ఎంతో చలి నుండి రక్షణ కల్పిస్తాయని వీటిని జాగ్రత్తగా భద్రపరచుకుని ఉపయోగించుకుంటామని విద్యార్థులు కలెక్టర్కు హామీ ఇచ్చారు

## గాంధీజీని మరోసారి అవమాన పరిచిన పాలకులు..




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 4** హైదరాబాద్ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకంలో గాంధీ పేరుని తీసివేసి బిజెపి మరోసారి మహాత్మా గాంధీజీని హత్య చేశారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సంచలన ఆరోపణలు చేశారు.ఆదివారం నాడు ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏలక్ష్మి తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ..... గతంలో జన సంఘ అధినేత నాథూరామ్ గాడ్సే గాంధీని ఒకసారి హత్య చేస్తే దాని అనుబంధ సంఘం నేడు మరొక మారు జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తీసివేసి మరోసారి హత్య చేశారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా ఊతమిచ్చిందని, కానీ నేడు అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పేదలను మధ్యతరగతి ప్రజలను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని దీనిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం ఆనాడు యూపీఏ (వన్) ప్రభుత్వం హయాంలో వామపక్షాల ఒత్తిడి మేరకు కామన్ మినిమం ప్రోగ్రాంలో భాగంగా తీసుకువచ్చిందని మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు కాబట్టి ఆయన పేరు మీద ఈ పథకాన్ని ఆనాడు ప్రారంభించినట్టు ఆయన గుర్తు చేశారు గత 20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం దేశంలో అమలవుతుందని రాష్ట్రంలో ఈ ఈ పథకంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు 90 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని అందులో 52 శాతం మహిళలు ఉన్నారని ఇప్పుడు కొత్తగా కేంద్రంలో అధికారుల్లో ఉన్న బిజెపి ప్రభుత్వ తెచ్చిన చట్ట వల్ల పది దినాలు తగ్గిపోతాయని యాంత్రికరణ పెరిగిపోతుందని అందువల్ల ఈ పథకాన్ని గతంలో లాగే యధాతధంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

### మానేపల్లిలో గ్రామంలో సర్పంచ్ గా సోమప్పకే ప్రజా తీర్పు
## ప్రజాసేవకునికి పట్టం కట్టిన గ్రామ ప్రజలు



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 4** గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఉత్కంఠ భరితంగా సాగిన మానేపల్లి పంచాయతీ పోరు లో సర్పంచ్ గా సోమప్పకే ప్రజా తీర్పు గ్రామంలో ప్రజల మధ్య చిన్న పెద్ద బేధం లేకుండా ప్రజల అందరితో సమన్వయ సంబంధాలతో గ్రామ ప్రజా నాయకుడిగా ఈ గెలుపుతో ఆయన కు ఇంకా బాధ్యతను పెంచారని గుర్తు చేశారు నిత్యం గ్రామ ప్రజల్లో ఉంటూ వారికి అండదండ ఆయన సాదాసీదా జీవనం గడుపుతూనే గ్రామ ప్రజా సేవలో ఉంటూ తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు గ్రామంలో రాజకీయ వర్గ బేధాలు లేకుండా సామరసంగా గ్రామ రాజకీయ పోరాటంలో ఆయనకు ఆయనే సాటి పంచాయతీ పోరు లో హోర హోరీగా సాగిన న్యాయాన్ని గెలిపించిన ప్రజా తీర్పు మానేపల్లి గ్రామ ప్రజలకి ప్రత్యర్థి అభ్యర్థి మద్యం డబ్బు బిర్యానీ ప్యాకెట్లు పంచి పెడుతూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టిన అప్పటికి ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవునికి గ్రామ అభివృద్ధికి కృషి చేసే ప్రజా నేతకి అంతిమ తీర్పు ప్రజాసేవకునికి పట్టం కట్టిన గ్రామ ప్రజలు మానేపల్లి గ్రామ ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో మరోసారి ప్రజా సేవకే పట్టం కట్టారు ప్రజల్లో నిరంతరం ఉండే నాయకులను తప్పకుండా ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని ఈ విజయమే గొప్ప ఉదాహరణ మండలంలో అత్యధిక ఓటర్లు ఉన్న గ్రామ పంచాయతీలో ఇది ఒకటి ప్రస్తుత తరంలో కార్పొరేట్ రాజకీయనికి తెరలేపుతున్న తరుణంలో గ్రామాల్లో ఓటర్ల వైఖరిని వారి స్థాయిని అంచనా వెయ్యలేని తారస్థాయిలో చేరుకున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో గ్రామ ప్రజలు నాయకులకు రాజకీయ పరీక్షలు ఎదురవుతూనే ఉంటాయి గ్రామంలో సేవకు అభివృద్ధికి ఆపద్బాంధవులకు సంక్షేమానికి కృషి చేసిన వారికి గ్రామ ప్రజల ఆశీర్వాదం అండదండలు ఎల్లవేళలా ప్రజా నాయకునికి వెన్నంటూనే ఉంటాయి ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ ప్రజలకు ఎన్నో సహాయ సహకారాలు అందించేవారు గత ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి కృషి చేసిన తీరును పరిశీలించిన గ్రామ ప్రజలు ఎట్టకేలకు ప్రజాభిప్రాయం మేరకు ప్రజాసేవకే పట్టం కట్టిన మానేపల్లి ప్రజానీకం గత కొన్ని సంవత్సరాలుగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ నాయకుని కాదు సేవకునిగా ప్రజలకు సేవలందిస్తున్నారు మానేపల్లి గ్రామంలో గత రెండు దశాబ్దాలుగా ప్రజాసేవలో ఉన్న నిరంతరం గ్రామ ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో ప్రజలకు సహాయ సహకారాల అందిస్తూ ముందుగా నేనున్నానన్న భరోసాను ప్రజల గుండెల్లో తనకు ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న సౌమ్యుడు మనసున్న మన ప్రజా నాయకుడు ఆయన ఏ పార్టీలో ఉన్నప్పటికీ ఆయన స్థానం ప్రజా ప్రస్థానం ఆనాటి నుండి సాధారణ జీవనశైలి ఆడంబరాలకు పాపులరిజం కోసం ప్రాకులాడే ప్రజానేత కాదు ప్రజల సమస్యల్లో అండగా ఉండే ప్రజా హృదయనేత ప్రజల్లో తన ఒరవడినీ చతురతను గతంలో ఆయన సేవలు గ్రామ అభివృద్ధి ప్రజల పట్ల ప్రత్యేక వైఖరి ఇలాంటి అన్ని అంశాలపై దృష్టి సారించిన ప్రజలు మరోసారి ప్రజాసేవ పనికి పట్టం కట్టారు తన సర్పంచ్ పదవి కాలంలో వృద్ధాప్య పింఛన్లు విడో పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించడంలో తన వంతు సేవ సహాయ సహకారాలు అందించారు పదవులు ముఖ్యం కాదు గ్రామసేవయే అంతిమ లక్ష్యం గ్రామంలో సామాజిక దృక్పథ నేపథ్యంలో రెండు దశాబ్దాల కాలం నుండి నేటి వరకు పదవులు ఆశించకుండా జనారణ్యంలో ఉంటూ గ్రామ సేవలో ఇతర కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజా సేవలో ముందుంటు ఆయన పదవులు ఉన్నా లేకున్నా స్థానికంగా ఉంటూనే ప్రజలకు ఎల్లవేళలా అండదండగా ఉంటూ చిన్న పెద్ద వయసుతో తారతమ్యం లేకుండా ఏ అభిప్రాయంతో పలకరించగలహృదయ శీలి మనసున్న ప్రజానేత పదవుల కోసం ఏనాడు ఆర్భాటాలు నిర్లక్ష్య వైఖరికి చావు లేకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార ఆయనొక పరిష్కార దార్శనికుడు గ్రామంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు ఎన్నో ఒడిదుడుకులను కార్పొరేట్ రాజకీయ శక్తిమంతులను కూడా సైతం లెక్కచేయకుండా నిస్వార్థంతో ప్రజాభిప్రాయాలను ధిక్కరించకుండా రాజకీయ చతురత నైపుణ్యత లక్షణాలు గల ప్రజాశీలి మానేపల్లి గ్రామంలో భవిష్యత్తు రాజకీయాల్లో ఆదర్శంగా తీసుకోవాల్సిన ప్రజా నేత గ్రామ ప్రజలలో మచ్చలేని మరువలేని ప్రజా నాయకుడు స్థానికంగా ప్రజల సహకారంతో ఘన విజయం సాధించారు



### సింగరేణి ఓసిఫి 5 ప్రాజెక్టును సందర్శించిన

## టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర నేతలు

**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ఓసిపి 5 ప్రాజెక్టు లో బాంబు పేలుళ్లతో ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల ప్రజలు అనేక భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ పేలుళ్ల దాటికి చుట్టూ ప్రక్కన ఉన్న గృహ నివాసాల ఇండ్లు, పగుళ్లు ఏర్పడి పడిపోతాయనే ఆందోళనలో ప్రజలు బయోందోళనకు గురవుతూన్నారని ఈ పేలుళ్ళ ద్వారా వచ్చే దుమ్ము ధూళి తో.. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని రెండు రోజుల క్రితం స్థానిక అర్జీ వన్ ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కలిసిబాంబు పేలుళ్లను నివారించాలని వినతిపత్రంఅందించివివరించిననేపథ్యంలో...సోమవారం రోజున తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప తదితర నాయకులు, సింగరేణి సంస్థ అధికారుల అనుమతితో ఓసిపి ఫైవ్ ప్రాజెక్టును సందర్శించి బాంబు బ్లాస్టింగ్ జరిగే తీరు తెన్నులను స్వయంగా దగ్గరుండి ప్రాజెక్టు అడిషనల్ మేనేజర్ ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈ బాంబు పేలుళ్ల ద్వారా ప్రభావిత ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా పేలుళ్లను జరపాలని, అధికారులను కోరడం జరిగింది.



### ముత్యంపేట పద్మశాలి సంఘం నూతన

## కార్యవర్గం ఎన్నిక

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్** మల్యాల మండలం ముత్యంపేట పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు.అధ్యక్షునిగా కొండబత్తిని త్రినాథ్. ప్రధాన సలహాదారుడు సామల దేవారాజం, గౌరవ అధ్యక్షులుగా గడ్డం రమేష్, ఉపాధ్యక్షులుగా చెట్టి పల్లి చక్రధర్, ప్రధాన కార్యదర్శి బాలే నవీన్, కాషియర్ గా వేముల రవీందర్, సహాయ కార్యదర్శిగా బాలే మధు, కార్యవర్గ సభ్యులుగా మంచాల చంద్రశేఖర్, గడ్డం కృష్ణ హరి, కట్కూరి రమ్య, బాలే నవ్య, కొండ బత్తిని కవిత, ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి.



**మెదక్ జిల్లా ప్రతినిధి మన సాక్షి గొంతుక జనవరి 4 రామాయంపేట** మండలం డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకలెక్టర్ ఆకస్మిక పరిశీలనపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా అందాలని , క్రమశిక్షణ ఉల్లంఘించినట్లయితే వేటు తప్పదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. ఆదివారం రామాయంపేట మండలం డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ప్రతిరోజూ వచ్చే ఔట్ పేషెంట్ల వివరాలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.హాజరు మరియు ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు మెరుగుపరచడం మరియు సిబ్బంది జవాబుదారీతనాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వాసుపత్రులను తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు, విధుల యందు బాధ్యతారాహిత్యం తగదనీ కలెక్టరేట్ కార్యాలయం నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రభుత్వాసుపత్రుల పనితీరు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. రోగులకు మెరుగైన వైద్యశాల లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయి కి

## ఎంపికైన విస్డం విద్యార్థులు



**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** 11వ తెలంగాణ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెట్పల్లి మినిస్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ విస్డం హై స్కూల్ కి చెందిన విద్యార్థులు చిదుమల్ల శాన్విక ( అండర్/12గర్ల్స్) 60 మీ రన్నింగ్ లో ప్రథమస్థానం, మారంపెల్లి శ్రేయష్ (అండర్/14బాయ్స్) షాట్ పుట్ లో ప్రథమ స్థానం,బద్దం ధీత్య (అండర్/10గర్ల్స్) 300 మీ రన్నింగ్ లో ప్రథమ, 60 మీ రన్నింగ్ లో ద్వితీయ బహుమతి సాధించి, ఈ నెల 18 న ఆదిలాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఏలేటి ముతయ్య రెడ్డి తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులను విస్డం హై స్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పిఈటి లు రవిష్ రెడ్డి, సునీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రశాంతంగా టెట్ పరీక్ష డీఈవో విజయ

### మొత్తం 119 మంది హాజరైనట్లు వెల్లడి

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 4** నర్సాపూర్ బివిఆర్ఐటి కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హతకు నిర్వహించిన టెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో విజయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాలో పరీక్ష నిర్వహణకు ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా రెండో రోజులో భాగంగా మొదటి పేపర్ కు100, రెండో పేపర్ కు 100 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా మొదటి పేపర్ కు 48 మంది హాజరు కాగా మధ్యాహ్నం నిర్వహించే పరీక్షకు71 మంది హాజరైనట్లు చెప్పారు.మొత్తం 119 మంది హాజరు అయినట్లు వెల్లడించారు. 81 మంది గైరాజర్ అయినట్లు వెల్లడించారు

### ఇటిక్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా

## ఏకగ్రీవంగా ఎన్నికైన సామల్ల గోపి



**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున పద్మశాలి సేవా సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సామల్ల గోపి , ఉపాధ్యక్షులు ఆడెపు రాము, కోశాధికారి బింగి మురళి, కార్యదర్శి జాప గంగాధర్ , సలహాదారులుగా మచ్చరాజ గంగారం ,స్వర్గం రాజారాం , ఆడెపు గంగాధర్ ,జక్కని పండరి, ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ అధ్యక్షులు భోగరాజు, బైరి గంగాధర్ మధు, శ్రీనివాస్, రాజు మహేష్ ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### వెంకటరాజయ్య తపన జనగామ సాహిత్య మాగాణిలో

## చిరస్మరణీయం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**:ప్రో.డాక్టర్ వెంకటరాజయ్య తపన జనగామ సాహిత్య మాగాణిలో చిరస్మరణీయమని పలువురు కవులు కళాకారులు అన్నారు.జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక అధ్వర్యంలో ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో దివంగత రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య యాది సభ,"జనగాం తపన" కవితా సంకలనంలో వారు మాట్లాడారు.యాది సభకు అయిలా సోమనర్సింహచారి, జనగాం తపన పరిచయసభకు జి.కృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటరాజయ్య సామాజ వికాసానికి జీవితమంతా తపన పడ్డారని అన్నారు.జనగామ జిల్లా కవులను ఏకతాటిపైకి తెచ్చిన వంద కవితలతో సంకలనం చేయడం జనగామ సాహిత్య చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ఈ సందర్భంగా కవులకు తపన పుస్తకాన్ని అందజేశారు.పుస్తకాన్ని తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ పరిచయం చేశారు.తొలుత వెంకట రాజయ్య ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమ నిర్వహణ,సమన్వయ కర్తగాడాక్టర్ వేముల సదానందం వ్యవహరించారు.ఈ కార్యక్రమంలోకల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,విశిష్ట అతిథి గా నెల్లుట్ల రవీందర్ రావు,ఆత్మీయ అతిథులు పెసరు లింగారెడ్డి,మోతె సురేందర్ రెడ్డి,లగిశెట్టి ప్రభాకర్,పెట్లోజు సోమేశ్వరాచారి,పొట్టబత్తిని భాస్కర్,కోక్కొండ జగదీశ్వరి,కొట్టె శ్రీలత, మంతెన వీరనర్సయ్య, కొలిపాక బాలయ్య, పానుగంటి రామమూర్తి,జోగు అంజయ్య,కడకంచి పాపయ్య, రేణుకుంట్ల మురళి,నక్క సురేష్,ఈ పుస్తకాన్ని అంకితం చేస్తున్న తాటికొండ వీర మల్లయ్య,తాటికొండ పెద్దన్న వారి సతీమణి స్వర్ణ, రాజయ్య సోదరి రచ్చ ఉపేంద్ర,ఇంతకింది తిరుపతి మహాలక్ష్మి కుటుంబ సభ్యులు, రంగరాజు ప్రసాద్ స్వాగతం, వందన సమర్పణ గడ్డం మనోజ్ కుమార్ చేశారు.

## జనగామ డివిజన్ ను టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలపండి.



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక** .రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ ను యైటింక్లయిన్ కాలనీ లోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కలపాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనగామ డివిజన్ గతంలో గ్రామ పంచాయతీ గా ఉందని అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉందని, దీని వల్ల డివిజన్ ప్రజలకు ఎమైనా అవసరం గానీ, శాంతి భద్రతల సమస్య ఉంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని , అదేవిధంగా గ్రామ పంచాయతీ గా ఉన్న జనగామ గ్రామం నోటిఫైడ్ ఏరియా, మున్సిపల్ నుంచి కార్పొరేషన్ లో విలీనం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ జనగామ డివిజన్ కు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున ఇందులో విలీనం చేసి డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

### చెంగిచెర్ల రెడ్డి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన

## మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**మేడిపల్లి /మన సాక్షి గొంతుక** మేడ్చల్ జిల్లా గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల లో రెడ్డి సంఘం క్యాలెండర్ ని మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చెంగిచెర్ల రెడ్డి సంఘం అధ్యక్షులు బండం వెంకటరెడ్డి జనరల్ సెక్రెటరీ పల్లె శేఖర్ రెడ్డి, ట్రెజరర్ చిలుకూరు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం బంధుమిత్రుల తో స్థానిక విద్య జ్యోతి హై స్కూల్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ రెడ్డి బంధుమిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రెడ్డి సంఘం ఏర్పాటు చేయడమనేది నాకు సంతోషం కలిగిస్తుందని అన్నారు. వచ్చే సంవత్సరము రెడ్డి సంఘం భవనం ఏర్పాటు కొరకై తాను ఆర్థిక సహాయం చేస్తానని అన్నారు. వచ్చే సంవత్సరం రెడ్డి సంఘం భవనంలోనే రెడ్డి సంగం క్యాలెండర్ ని ఆవిష్కరించాలని సూచించారు. రెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టంగారి మాధవరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అగ్రవర్ణ పేద రెడ్ల కు జరుగుతున్న అన్యాయాన్ని రెడ్డి బంధు సోదరులకు వివరిస్తూ భవిష్యత్ తరాలలో అగ్రవర్ణ పేద విద్యార్థులకు జరిగే అన్యాయాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి అనేది రెడ్డి బంధుమిత్రులకు వివరించారు. మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రష్ యాదవ్ మాట్లాడుతూ రెడ్డి అనేది కులం కాదని అది ఒక బ్రాండ్ అని అన్నారు. సమాజంలో రెడ్డి అనే వ్యక్తి ఎక్కడున్నా తనతో పాటు పదిమందికి సహాయం చేసి ఎదుటివారి కష్టం తన కష్టంగా భావించే వ్యక్తి రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి,రవి గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్రి శివశంకర్, కొత్త కిషోర్ గౌడ్ ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,సామల పవన్ రెడ్డి ,బింగి జంగయ్య,బీజేపీ నాయకులు ఏర్పుల మహేష్ రసాలవెంకటేష్ రెడ్డి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కుమ్మర సంఘం అధ్యక్షులుగా

# ఏదునూరి వెంకటేష్ ఎన్నిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణంలో ఆదివారం కుమ్మర సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సర్వసభ్య సమావేశంలో జనగామ పట్టణ కుమ్మర సంఘం అధ్యక్షులుగా ఏదునూరి వెంకటేష్ ప్రజాపతి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినది.అలాగే గౌరవ అధ్యక్షులుగా ఏదునూరి బిక్షపతి ప్రజాపతి,ఉపాధ్యక్షులుగా కల్పగిరి ఎల్లయ్య ప్రజాపతి,ప్రధాన కార్యదర్శిగా చిరుచునగండ్ల ఆంజనేయులు ప్రజాపతి,కోశాధికారిగా జివిలికపల్లి నరహరి ప్రజాపతి,గౌరవ సలహాదారులుగా జివిలికపల్లి కార్తీక్ కుమార్ ప్రజాపతి మరియు మడికొండ నర్సింహులు ప్రజాపతి,మడికొండ అబ్బయ్య ప్రజాపతి గౌరవ సభ్యులుగా ఉట్కూరి శంకర్ ప్రజాపతి మరియు ఇజ్జగిరి భాస్కర్ ప్రజాపతి కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు,మల్లేశం ప్రజాపతి,అంజయ్య ప్రజాపతి, ఏదునూరి రాజు ప్రజాపతి,పరుశరాములు ప్రజాపతి,గర్నపల్లి నరసింహులు ప్రజాపతి,శివ ప్రజాపతి,తరిగొప్పుల కనకయ్య ప్రజాపతి,నార్లపల్లి శ్రీను ప్రజాపతి,సోమయ్య ప్రజాపతి ఎన్నిక కావడం జరిగింది.కుమ్మర్ల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని అధ్యక్షునిగా ఎన్నికైన ఏదునూరి వెంకటేష్ ప్రజాపతి మాట్లాడడం జరిగింది.ప్రభుత్వం ద్వారా రావాల్సిన అనేక రకాల సంక్షేమ కార్యక్రమాల కోసం కృషి చేస్తానని వాగ్దానం చేయడం జరిగింది . భవిష్యత్తులో కుమ్మర్ల సంక్షేమం కోసం సభ్యులందరూ కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కుమ్మరుల అభివృద్ధి కోసం జనగామ పట్టణ కేంద్రంలో మట్టి పాత్రల నైపుణ్య శిక్షణ కేంద్రం కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక గణపతులని తయారు చేయడం కోసం ప్రజల ఆరోగ్యం కోసం మట్టి పాత్రలు తయారు చేయడానికి ప్రభుత్వం జనగామ పట్టణ కేంద్రంలో మట్టి పాత్రల విక్రయ కేంద్రము మరియు తయారీ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కుమ్మర్లకు ఉపాధి కల్పించాలని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇప్పించాలని ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించాలని గౌరవ అధ్యక్షులు ఏదునూరి బిక్షపతి ప్రజాపతి కోరడం జరిగినది.



## ఊరు నుండి కోతులను బయటికిపంపడానికి

# విచిత్ర వేషధారణలో-గ్రామ ప్రజలు, పాలక మండలి

రామగుండం పట్టణం .మన సాక్షి గొంతుక. గ్రామాల నుండి కోతులను బయటకు పంపడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి-గ్రామ ప్రజలుపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ పాలకమండలి, గ్రామ ప్రజలు, యువత అందరు కలిసి గ్రామం నుండి కోతులను బయటకు పంపడానికి ఎలుగుబంటి, విచిత్ర వేషధారణతో గ్రామం నుండి కోతులను బయటికి పంపడానికి ఓ ప్రయత్నం చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోతులు ఊరు నుండి బయటకి పోతున్నాయి కానీ ఎప్పటికీ కోతులు రాకుండా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారులు దృష్టి పెట్టి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామాలలో కోతులను బయటికి పోయే విధంగా చేయాలని పాలకమండలి ప్రజలు కోరుతున్నారు. కోతులవలనరోజువారిపనులుచేసుకోలేకపోతున్నారు.పిల్లలపైన వృద్ధుల పైన పడి కొరుకుతున్నాయి తీవ్రమైన భయాందోళనకు ప్రజలు గురి అవుతున్నారు. పంట పొలాలు, మొక్క జొన్న, కూరగాయలు చిక్కుడుకాయలు, పండ్ల చెట్లు, ఏమున్నా కోతులు ఎగబడి తింటూ ఒక్కటి కూడా లేకుండా చేస్తున్నాయి. గందరగోళం చిందరవందర నిత్యం కళ్ళముందే కోతులు ధ్వంసం చేస్తున్నాయి. రైతులు ఏం చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు.అన్నిటిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా వచ్చిన పాలకమండలి ప్రజలు యువత కలసి ఓ ప్రయత్నం చేయడం జరిగింది ప్రస్తుతం పారిపోతున్నాయి కానీ శ్వాసితమైన పరిష్కార మార్గం ప్రభుత్వం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువత, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జనగామ పట్టణంలోని ఓం సాయి గార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి వివిధ మండలాల నుండి విచ్చేసిన ఆర్యవైశ్య మహాసభ నాయకులు,ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూఆర్యవైశ్యుల ఐక్యతే సంఘ బలమని,ఐక్యంగా ముందుకుసాగినప్పుడేసామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా బలపడగలమని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య సమాజాన్ని ఒక్క తాటిపైకి తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.డా.గంగిశెట్టి ప్రమోద్ కుమార్ నాయకత్వంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతుండగా,ప్రతి మండలంలో సంఘాన్ని బలోపేతం చేయాలన్న సంకల్పంతో పనిచేస్తుండటం ప్రశంసనీయం.సంఘ ఐక్యత, పరస్పర సహకారం,సామాజిక బాధ్యతలతో ముందుకు వెళ్లాలన్న దిశగా ఆయన చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని నాయకులు కొనియాడారు.అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,రానున్న కాలంలో ఆర్యవైశ్య సమాజానికి మరింత గౌరవం, గుర్తింపు తీసుకువచ్చే విధంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా జనవరి 11 ఆదివారం రోజున వరంగల్ నగరంలో నిర్వహించనున్న ఓయూ జేఏసీ మహా గర్జన కార్యక్రమానికి జనగామ జిల్లా పరిధిలోని అన్ని మండలాల నుండి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘన విజయం చేయాలని జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా ఆర్యవైశ్య సమాజ సమస్యలు,హక్కులు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని,సంఘ బలాన్ని చాటే చారిత్రాత్మక సభగా దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఆర్యవైశ్యుడిపై ఉందని పేర్కొన్నారు.సంఘ బలమే మన బలంఐక్యతే ఆయుధం అనే నినాదంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య,మాజీ జిల్లా అధ్యక్షులు మహంకాళి హరిచంద్రగుప్త,ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు,రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్,మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మదశీశెట్టి వర్ధిని,గంగిశెట్టి అనూజ,కలావతి,చారగొండ్ల ప్రసాద్,ఉపేందర్,పబ్బ సంతోష్,గట్టు రాధాకృష్ణ,ముక్కా ప్రకాష్,గట్టు వెంకటేశ్వర్లు,గజ్జి సంతోష్,తమ్మి రాంబాబు,గంగిశెట్టి మనోజ్ కుమార్,అరుగుల శ్రీనివాస్,శంకర్ లింగం శివరామకృష్ణ పాల్గొన్నారు.



# వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి...

మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణపూర్ : రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అండర్ పాస్ వద్ద ఎస్సై ఎల్. భూమేష్ వాహన తనిఖీలు చేపట్టారు వాహనాల పత్రాలు సరిగా లేని వారందరికీ జరిమాన విధించారు ఈ సందర్భంగా ఎస్ఐ.ఎల్ భూమేష్ మాట్లాడుతూ వాహనదారులు అందరు కూడా పత్రాలు అన్ని ఉంచుకోవాలని రాంగ్ రూట్లో వెళ్లరాదని మద్యం తాగి ఎవరైనా పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులను మీద కేసులు అవుతాయని హెచ్చరించారు ఈ తనిఖీలలో ఎస్ ఐ. ఎల్. భూమేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్ పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన

# సర్పంచ్ సింగెం చైతన్య రాజు

## -ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని నానక్ నాగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 5 గ్రామ సర్పంచ్ సంగెం చైతన్య రాజు ఘనంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పాల్గొని. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ సభ్యులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య, సర్పంచ్ సంగెం చైతన్య రాజు మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఉన్నత విద్య, చదువులు, చదువుకోవాలని, సూచించారు. యువకులు శారీరకంగా మానసికంగా దేహ దారుఢ్యంతో ఉంటారని అన్నారు. క్రీడల వల్ల స్నేహ భావం, కులమత భేదాలకు తావు ఇవ్వకుండా దోహదపడతాయి. యువత చెడు వ్యసనాలకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ లాంటి వాటికి దూరంగా ఉండాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలోనేషనల్ బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ కుమార్, రాష్ట్ర బిసి ఉమెన్ ప్రెసిడెంట్ పద్మ,నేషనల్ ఉమెన్ ప్రెసిడెంట్ అనురాధమ్మ,రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ప్రెసిడెంట్ ప్రవీణ్ ముదిరాజ్,స్టేట్ బిసి స్టూడెంట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ అభిలాష్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు సంగెం రాజు, వార్డ్ నెంబర్లు, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడిగా పీఠం


# కైవసం సంధ్య రామకృష్ణారావు



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 4 మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షుడిగా పీఠం కైవసం చేసుకున్న మంగళపర్తి సర్పంచ్ సంధ్య రామకృష్ణారావు జిల్లాలో గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి దక్కినందుకు. హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యకర్తలకు అండదండలుగా ఉంటానన్నారు మండల జిల్లా స్థాయిలో కోరంతోనే జిల్లా ఉపాధ్యక్ష పదవి సాధ్యం అయిందని మద్దతు తెలిపిన సర్పంచ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో నేడు ఫోరం పదవులకు పెరుగుతున్న క్రేజ్ సవాల్ గా స్వీకరిస్తున్న ఇరు పార్టీల సర్పంచులు ఫోరం పదవులకు పార్టీలు రాజకీయాలు చేయొద్దు సమన్వయంతో మద్దతు ఐక్యతతో తెలిపాల్సిన అవసరం ఉంది ఫోరం రాజ్యాంగబద్ధంగా ఒక ప్రాతినిధ్య సంస్థ మాత్రమే ఇరు పార్టీల సర్పంచులు కూటమి రాజకీయాలు కాకుండా మద్దతుకే జై కొట్టాల్సిన అవసరం ఉంది నూతన సర్పంచులు ఐక్యమత్యంగా కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి ఫోరం పదవుల కోసం సర్పంచ్ ప్రజాసేవలో ఉండాలి తప్ప అధికారాన్ని దుర్వినియోగానికి కృషిచేయొద్దన్నారు గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పడాలి సర్పంచులు పదవుల కోసమే కాదు గ్రామ సేవకు సంక్షేమానికి అభివృద్ధి వైపు బాటలు వెయ్యాలన్నారు ఇరువురి పార్టీల మధ్య ఫోరం పదవికి తెర పడింది

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్



మన సాక్షి/మల్యాల ప్రతినిధి, నేరెళ్ళ శ్రీనుమల్యాల మండలంలోని రాజరాం గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్ , వార్డు సభ్యులు గుర్రం విజయ్ కుమార్ గుర్రం శంకర్ గుర్రం రాజు శివరాత్రి రాజలింగం గుర్రం వెంకట నరసయ్య గుర్రం తిరుపతి శివరాత్రి రాజశేఖర్ మరియు గ్రామానికి చెందిన భాజపా బిఆర్ఎస్ నాయకులు 30 మంది తో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లా చేరారు. ఎమ్మెల్యే సర్పంచ్ మరియు వార్డు సభ్యులను నాయకులను పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించినారు.ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి చూసి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు సర్పంచ్ గుర్రం విజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్యాల మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు నూకపల్లి సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్ ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, రాజారావు ఉప సర్పంచ్ భక్తి శ్రీనివాస్, రామన్నపేట,రాజారం ల మాజీ సర్పంచ్ లు వెలమ లక్ష్మారెడ్డి ఎడపల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ యువజన నాయకుడు గుర్రం శ్రీకాంత్, మరాఠీ సత్తన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో గులాబీ జెండా ఎగరవేద్దాం:

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా నాయకులు సమరోత్సాహంతో పనిచేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో మాజీ సొసైటీ ఛైర్మన్ బద్ధం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీపై రెండవ సారి గులాబీ జెండా ఎగరవేయాలని, ఇందుకోసం కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. మున్సిపాల్టీలో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటి పరిష్కారంలో ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపటం లేదన్నారు. మున్సిపల్ పరిధిలో రోడ్లు అధ్వానంగా తయారు అయ్యాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. వార్డుల వారీగా పార్టీనీ బలోపేతం చేయాలని సూచించారు. త్వరలో మున్సిపల్ పరిధిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండి చెర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు గోవర్ధన్ రెడ్డి, నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బిసొల్ల శ్రీధర్, సీనియర్ నాయకులు ప్రభు గౌడ్, మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పార్శి బాలకృష్ణ, ఏజాస్, వేణుగోపాల్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షులు సంగెం శ్రీనివాస్ ముదిరాజ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామ శాఖ నూతన అధ్యక్షులు గా సంగెం శ్రీనివాస్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం మొండి గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు . గ్రామ శాఖ అధ్యక్షులు బీసీ సామాజిక వర్గానికి చెందిన సంగెం. శ్రీనివాస్ ముదిరాజ్ ను అందరి సమక్షంలో మొండి గౌరెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడి గా నూతనంగా ఎన్నుకున్నారు. తదనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించినందుకు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రం శేఖర్ రెడ్డి, మద్రిపల్లి బాలరాజు యాదవ్, గుర్రం అశోక్ రెడ్డి, సలేంద్ర రాజు యాదవ్, ఉప సర్పంచ్ బడే కుమార్, గోరటి జగన్, బోరిగ మంగమ్మ యాదయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవా చేయడమే నా లక్ష్యం...

## సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం సాల్వాపూర్గ్రామంలో సర్పంచ్ ఎన్నికలలో వాడ వాడ తిరిగినప్పుడు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఒక్కొక్కటిగా సాల్వాపూర్ సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్ పరిష్కరిస్తున్నారు.ఇచ్చిన మాట ప్రకారం సాల్వాపూర్ గ్రామం లో 7 వ వార్డులో ప్రధానంగా నీటి సమస్య ఉండడంతో తన స్వంత ఖర్చులతో బోర్ వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా ఆ వార్డు సభ్యులు తనకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచిగా ఎన్నికైన తర్వాత ఇలా ప్రజాసేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని సర్పంచ్ మిద్దెల శ్రీధర్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమం లోఉప సర్పంచ్ వల్లూరి కిష్టయ్య, వార్డ్ మెంబర్స్ నిమ్మల రాజు ,వల్లూరి బాను,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కీసరి పోచయ్య, నడిగొట్టు శ్రీకాంత్, వల్లూరికుమార్,పరమేష్,సిద్ధులు ,నాగరాజు ,అనిల్ నరేష్ కిష్టయ్య లింగం బాలయ్య నర్సింలు పాల్గొన్నారు.

### గోంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో తంగడపల్లి శివాలయం టెంపుల్ లో ప్రత్యేక అభిషేకం, అన్నదానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):చేవెళ్ల మండల పరిధిలోనితంగడపల్లి గ్రామ ప్రసిద్ధ శివాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ గుంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అత్యంత భక్తి భావంతో జరిగాయి.ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ యువతను దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తి భావనతో పాటు సేవా దృక్పథం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుంగుపల్లి శ్రీపాల్ వెల్లడించారు.